ఏరువాకకు... సన్నద్ధమవుతున్న అన్నదాతలు..

- ప్రారంభమైన రోహిణికార్తె
- జిల్లాలో వానాకాలం పంటలకు సిద్ధమవుతున్న అన్నదాతలు
- నకిలి విత్తనాల విక్రయానికి అడ్డుకట్ట వేస్తున్న యంత్రాంగం
- సకాలంలో రైతులకు ఎరువుల అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు
- ఏరువాకకు...సన్నద్ధమవుతున్న అన్నదాతలు..

మన్యంకొండ సమీపంలో నాట్లు వేయడానికి సిద్ధంచేసిన నారుమళ్ళు(ఫైల్)

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏరువాకకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు.గురువారం నుండి రోహిణికార్తె ప్రారంభమైంది.దీంతో వానాకాలం పంటలపై రైతులు దృష్టి సారిస్తున్నారు. దుక్కులకు,ఎరువులను తరలించి తమ వ్యవసాయ పొలాలను సిద్ధం చేసుకొంటున్నారు. దీంతో పద్ధతి ప్రకారం రైతులు వానాకాలం పంటలకు ఏర్పాట్లు చేసుకొంటున్నారు.రబీ పంటల ధాన్యం అమ్మకాలు పూర్తి స్థాయిలో పూర్తి కాకముందే రోహిణికార్తె వచ్చేసింది. అందుకే రైతులు ఏరువాకకు సిద్ధం మవుతు న్నారు.రుతుపవనాల రాక త్వరలో రానుండటంతో ఏరువాకకు రైతులు సిద్ధం చేసుకొంటున్నారు.తొలకరి వానల కంటే ముందే ప్రభుత్వం ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుంది.వర్షాకాలంలో జిల్లాలో వరితో పాటు కందులు,ఆముదాలు.పత్తి,జొన్న,వేరుశెనగ, తదితర పంటలను సేద్యం చేస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఆ పంటలను సేద్యం చేసుకోవడానికి రైతులు ప్రణాళికలు వేస్తున్నారు.

సేద్యానికి మంచి ముహూర్తం రోహిణికార్తె..

రోహిణికార్తెలో వర్షాకాలం పంటలు ప్రారంభిస్తే అవి బాగా పండి మంచి దిగుబడులు వస్తాయని రైతులు భావిస్తారు.అనాదిగా ఈ ఆచారం వస్తుంది.అందుకే రోహిణికార్తెలో పంటల సేద్యం ప్రారంభానికి రైతులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తారు.వాతావరణం పరిస్థితుల దృష్ట్యా కూడ ఇది చాలా మంచిదని వ్యవసాయాధికారులు అంటున్నారు.

నకిలి విత్తనాల విక్రయానికి అడ్డుకట్ట

రోహిణికార్తెలో పంటల సేద్యం ప్రారంభానికి రైతులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండటంతో దానికి తగ్గట్లు జిల్లాలో నకిలి విత్తనాల విక్రయానికి అడ్డుకట్ట వేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకొంటున్నారు. విత్తనాలు, పురుగుమందుల దాకాణాలపై ఓ కన్నేసి ఉంచారు. ముమ్మరంగా తనఖీలు చేస్తున్నారు. ఈ విషయంలో నిబందనలు ఉల్లఘించే వారిపై పిడియాక్ట ఉపయోగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.అయితే ఈ ఏడాది వర్షాకాలంలో రైతులు ఏ పంట ఏ మేరకు వేస్తారోనని ఇదివరకే సంబందిత జిల్లా,మండలాల అధికారులు అంచనాలను సిద్ధం చేశారు.

దేవరకద్ర మండలంలో పంటల అంచనాలు..

దేవరకద్ర మండలంలో ఈ వర్షాకాలంలో ఏ పంట ఎంత వేస్తారో అధికారులు ఇదివరకే అంచనా వేశారు.మండలంలో దాదాపు 18500 ఎకరాలలో వరి పంట వేస్తారని అధికారులు అంచనా వేశారు. అలాగే జొన్న 100,పత్తి 11000,ఆముదాలు 600,కందులు 1000 ఎకరాలలో చొప్పున సేద్యం చేస్తారని అంచనా వేశారు.పరిస్థితుల దృష్ట్యా ఈ అంచనాలలో మార్పు కూడ రావచ్చని మండల వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్ తెలిపారు.పంటలు వేసే రైతులు ఎప్పటికప్పుడు పంటలకు తగ్గట్లు సస్యరక్షణ చర్యలు చేపట్టి,సంబందిత అధికారుల సూచనలు పాటించాలని ఆయన రైతులకు సూచించారు.

సీఎం సమావేశానికి హాజరైన కలెక్టర్ ఎస్పీ..

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే25,ప్రభాతవార్త:హైదరాబాద్‌లోని డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సీఎం కేసీఆర్ అధ్యక్షతన వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాలు, రాష్ట్ర పోడు పట్టాలు తదితర అంశాలకు సంబంధించి సమీక్షించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రోజేవారీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. తెలంగాణ కీర్తికి సగర్వంగా చాటేలా దశాబ్ది ఉత్సవాలు పండుగలా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ కే నరసింహా హాజరయ్యారు.

హాజరైన కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..!

- నెట్టెంపాడు, జూరాల, భీమా, కల్వకుర్తి కాంగ్రెస్ హయాంలో ప్రారంభించాం..
- తొమ్మిదేండ్లలో పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదు..
- 14అసెంబ్లీ స్థానాలు గెలిపించి ఆశీర్వదించండి..
- జడ్చర్ల బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- ధరణిని అంతం చేస్తా : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క
- భట్టి, రేవంత్ కలిసి త్వరలో బస్సు యాత్ర : ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే
- ముఖ్య అతిథిగా హాజరైన హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్
- పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర బహిరంగ సభ విజయవంతం

బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే25, ప్రభాతవార్త: వచ్చే జనవరిలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక డా.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సభకు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గే ఆదేశాలు రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకొని, మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి నేటికి 800 కిలోమీటర్లు పూర్తి కావడం అభినందనీయమన్నారు. నిజాం నవాబులు, రజాకార్ల నుంచి విముక్తి అయినప్పుడు తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు పాలమూరు బిడ్డ అని గుర్తుచే

ప్రజలకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

శారు. కేసీఆర్ కరీంనగర్ ప్రజలను మోసగిస్తే 2009లో పాలమూరు బిడ్డలు ఆదరించి ఎంపీగా గెలిపిస్తే ఈ జిల్లాకు ఆయన చేశాడో చెప్పాలన్నారు.2010లోకృష్ణానదికి వరదలు వచ్చి అలంపూర్ అతలాకుతలం అయితే బంజరాహిల్స్‌లోని తన బంగ్లా అమ్మి అయినా పేదలను ఇల్లు కట్టిస్తా అని మాయమాటలు చెప్పాడని దుయ్యబట్టారు. తెలంగాణ వస్తే మొదట పాలమూరు అభివృద్ధి చెందాలి.. పాలమూరు బాగుకోసమైనా తెలంగాణ రావాలని ఆనాడు అని తెలంగాణ వచ్చాక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలదని ప్రశ్నించారు. వలసలు, ఆత్మహత్యలు ఆగలని, నిరుద్యోగం పోవాలని, మన నిధులు మనకు కావాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నేడు నిరుద్యోగులు ఆటోలు నడుపుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. 1569 మంది బలిదానాలు చేసుకున్నది నేడు గొర్రెలు, బర్లు కాయడానికి తెలంగాణ తెచ్చుకున్నదని ప్రశ్నించారు. 2006లో తాను రాజకీయంలోకి అడుగుపెడితే మిడ్జిల్ ప్రాత బిడ్డల తనను ఆదరించారని నేడు ఇంత పెద్ద పోస్ట్ వచ్చిందని అది ఇక్కడి బిడ్డల గొప్పతనమని చెప్పారు. గజ్వేల్, సిద్దిపేట, కరీనగర్‌కు, మెదక్‌కు నిధులు ఇస్తారని పాలమూరుకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. తన మీద 130 కేసులు పెట్టించినా భయపడలేదని పేర్కొన్నారు. తాను ఎంతో కృషి తీసుకొచ్చిన నారాయణపేట ఎత్తిపోతల పథకం ఆపిండని విమర్శించారు. జడ్చర్ల ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ చేడం తప్పా ప్రజలకు ఏం చేశాడో చెప్పాలన్నారు. ఉమ్మడి పాలమూరులోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ హయాంలో ఉన్నప్పుడు పూర్తి చేసిన పథకాలు, పనులు మాత్రమే ఉన్నాయని కొత్తగా చేసిందేమి ఏమీ లేదన్నారు. జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో అయినా, పిల్లలమర్రి చౌరస్తాలో అయినా సరే చర్చ పెడదామని సవాలు విసిరారు. ఉమ్మడి పాలమూరుల జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లు గెలిపించి మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. బోయలను ఎస్టీల్లో చేర్చుతామని..పాలమూరు, నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాల్లో తాము ఓట్లడగమని, డబుల్ బెడ్రూం ఇల్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగొద్దని సవాల్ విసిరారు. ఆరోగ్య శ్రీ పునురుద్ధరించి రూ.5లక్షల పేదలకు ఉచిత వైద్యం, రూ.500 సిలిండర్, పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు అందజేస్తామన్నారు.

అంతకముందు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..

ఆదిలాబాద్ నుంచి ప్రారంభించిన పాదయాత్ర జడ్చర్ల వరకు



హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రి సుఖ్విందర్ సింగ్‌కు వేంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరిస్తున్న అనిరుధ్‌రెడ్డి

సభకు హాజరైన అశేషజనవాహిని

చేరుకున్నదన్నారు.ఎన్నికల కోసం, రాజకీయాల కోసం పాదయాత్ర నిర్వహించడం లేదని, మార్పు కోసం, రాహుల్ గాంధీ సందేశాలను గ్రామాలకు తీసుకు వెళ్లేందుకు చేపట్టినట్లు చెప్పారు. రాహుల్ గాంధీపై తప్పుడు కేసు పెట్టి, మాట్లాడే హక్కు లేకుండా, కేసులు, అరెస్టులు, చేస్తూ అప్రజాస్వామ్య ధోరణలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెళ్తుందన్నారు. అందుకే కర్ణాటకలో కాంగ్రెస్‌ను చేరదీసి బీజేపీని రాష్ట్రం నుంచి ఖాళీ చేయించారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో పేదలకు పంచిన 24లక్షల ఎకరాల భూమని ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వ లాక్కుంటుదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎల్‌కేజీ టు పీజీ ఉచిత నిర్బధ విద్య అందజేస్తామని, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఉద్యోగం వచ్చే వరకు 4వేల నిరుద్యోగ భృతి..మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు..

అనంతరం సభ విజయవంతానికి కృషి చేసిన జీఎంఆర్, అనిరుధ్‌రెడ్డిని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి మాణిక్ రావు ఠాక్రే..పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్, ఒబేదుల్లా కొత్వాల్, యుత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులుమల్లు రవి, ఎర్రశేఖర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

జులై వరకు పనులు పూర్తి చేయాలి..!

రావులపల్లి గ్రామస్తుల చిరకాల వాంఛ

పెద్దపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : భూత్పూర్ మండలం రావులపల్లి గ్రామం రావులపల్లి పెద్దవాగుపై 3.40 కోట్లతో నిర్మి స్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవం తం చేయాలని కాంట్రాక్టర్‌ను అధికా రులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే ఆల బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిం చారు. పనులు ముమ్మరగా కొనసాగు న్నాయని ఇప్పటికి 70శాతం పూర్త య్యాయని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం రావులపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక అని పనులు నాణ్యవంతంగా చేపట్టాలని ఆదేశించారు. జులై చివరి నాటికి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు. బ్రిడ్జికి అతి సమీపంలోనే చెక్‌డ్యాం కూడా నిర్మిస్తామని తెలిపారు. చెక్ డ్యామ్‌తో ఈ ప్రాంత ప్రజలకు వ్యవసాయ బోరుబావులు రీచార్జ్ అవుతాయని, భూగర్భ జలం కూడా పెరుగుతుందన్నారు.

హలో యాదవ్ ఛలో ఇందిరాపార్కు..!

మంత్రి తలసానిపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

రేవంత్‌రెడ్డి యాదవులకు వెంటనే క్షమాపణ చెప్పాలని యాదవుల డిమాండ్

హైద్రాబాద్ ధర్నాకు తరలివెళ్తున్న దృశ్యం

మక్తల్,మే 25 ప్రభాతవార్త : రేవంత్‌రెడ్డి యాదవులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పేడ పిసికేటోడు అని కించపరిచే విధంగా మాట్లాడినందుకు వెంటనే యాదవులకు క్షమాపణ చెప్పాలని యాదవ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణ చెప్పేంత వరకు వదిలేదని లేదని విజ్ఞప్తి చేశారు.ఛలో ఇందిరాపార్కు ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన గొర్రెల కాపరుల సహకార సంఘం మాజీ జిల్లా డైరెక్టర్, అల్లాపురం నర్సింహులు యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొల్ల నర్సింహులుయాదవ్, బిసి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బిసి సేన నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ ప్రెసిడెంట్ చంద్రపంచ రమేష్ యాదవ్, హస్నాబాద్ సర్పంచ్ పకీరప్ప యాదవ్, నందిగామ వెంకటయ్య, గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత,మే 25 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమరచింత మండలం చిన్నకడ్మూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మిట్ట నందిమళ్ల గ్రామానికి చెందిన 20 మంది పార్టీలకు చెందిన వారు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కండువా వేసుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ తమ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని కులాలను అభివృద్ధి దశలో తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రా జేశ్వరమ్మ శ్రీనివాస్‌గౌడ్,జడ్పీటిసి మార్క సరోజ వెంకటయ్య, చుక్క ఆశిరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఎస్ఎ రాజు,టిఆర్ఎస్ మండలఅధ్యక్షులు రమేష్ ముదిరాజ్, బాబు

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

రెడ్డి,నాగభూషణం గౌడ్,లెనిన్ షానవాజ్,రఫీ,మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు,బిఆర్ఎస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

వికలాంగ యువకుడితో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే చిట్టెం

అభివృద్ధి పనుల్లో ప్రజాసేవలో బిజి బిజీగా ఉండే ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం అమరచింత మండలం చిన్నకడ్మూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా పర్యటించిన సందర్భంలో ఎమ్మెల్యే చిట్టెం అక్కడే ఉన్న వికలాంగ యువకుడి దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి అతని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ వికలాంగ యువకుడు ఎలక్ట్రానిక్ స్కూటీ కావాలని ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే ఎలక్ట్రానిక్ స్కూటీ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆప్యాయంగా పలకరించి తను అడిగిన వెంటనే ఎలక్ట్రానిక్ స్కూటీ సమకూరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆ వికలాంగ యువకుడు సంతోషం వ్యక్తం చేశాడు. దీంతో అక్కడున్న ప్రజలు ఎమ్మెల్యేను ఆ వికలాంగ యువకుడ్ని ఆశ్చర్యంగా గమనించారు.

వనపర్తి వాసులకు తీరిన కష్టాలు..!

- మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతు హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ , మార్కెట్ చైర్మన్

బాణసంచా కాల్చుతున్న టీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్,మే 25 ప్రభాతవార్త: వనపర్తి రాంనగర్, మెట్‌పల్లి, చిట్యాల రహదారి ప్రాంతాలు రెసిడెన్షియల్ జోన్లుగా గుర్తిస్తు ఉత్తర్వులు గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల స్వార్థ ప్రయోజనాల కోసం వనపర్తి పట్టణానికి ఆనుకుని ఉన్న రాంనగర్ కాలనీ, మెట్‌పల్లి , చిట్యాల రోడ్డు ప్రదేశాలను ఇండస్ట్రీ ఏరియా జోన్లుగా చూపిస్తు తీసుకున్న నిర్ణయం వనపర్తి ప్రజలను చాలా ఇబ్బందులకుగురి చేసినటువంటి విషయాన్ని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మంత్రికి లెటర్ ఇవ్వడంతో స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అనేకమార్లు డీఎంఎ క్రీడలో కుట్ర చేశారని అదే విధంగా నర్సింగాయపల్లి రోడ్డులోని ఒక మిల్లుకు తన అనుచరుడు కి మేలు చేయడానికి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రీయల్ జోనుగా చిత్రీకరించారని తద్వారా అక్కడ పేద ప్రజలు భూములు, ప్లాట్లు వేసుకోవడానికి ఇబ్బందిగా మారి అనేక ఇబ్బందులు పడ్డ పరిస్థితులలో మంత్రి స్పందించి ఈ జీవో తెచ్చారని వారు తెలిపారు. దీని ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఇంటి పర్మిషన్లు రావడంలో సులభతరమైందని వారికి లోన్లు రావడం జరుగుతుందని , దీంతోపాటు మున్సిపల్ ఆదాయాన్ని కూడా 10 నుండి 15 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటి వరకు పారిశ్రామిక జోన్ కింద ఉండడంతో స్థానికులకు ఇబ్బందులు , 15 ఏళ్ల క్రితం పట్టణానికి దగ్గరగా ఉన్నాయన్నా సాకుతో పారిశ్రామిక జోన్‌గా గుర్తింపు, దీంతో ప్లాట్లు కొన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి , లోన్లకు ఇంటి పర్మిషన్లకు తీవ్ర ఇబ్బందులు, ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వ దృష్టికి మంత్రి తీసుకువెళ్లి ఎట్టకేలకు రెసిడెన్షియల్ జోన్లుగా గుర్తిస్తూ జీవో నంబర్ 77 ను మున్సిపల్ శాఖ విడుదల చేయడంతో ఇబ్బందులు తొలగిపోవడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి లకు టీఆర్ఎస్ నాయకులు ఉంగ్లం తిరుమల్, నందిమల్ల సుబ్బు, తిరుపతయ్య, యూకే శ్రీనివాస్, నగేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరు కాపు విద్యా వసతి గృహానికి సహకారం

వనపర్తి ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: మున్నూరు కాపు విద్యావసతి గృహానికి సహకారం అందిస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బండారు నగర్‌లో గురువారం మున్నూరు కాపు కామన్ హాల్, బ్యాంకెట్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ....పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని అప్పుడే వారిలో ఉన్న ప్రతిభను నిరూపించుకోగలుగుతారని అన్నారు. సివిల్స్ ర్యాంకులు సాధిసునతన్న వారిలో మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి పేదల పిల్లలు 90శాతం మంది ఉంటున్నారని అన్నారు. సామాన్యులకు సహకారం అందిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. నా వంతుగా రూ.20 లక్షల వరకు విద్యా వసతి గృహానికి సహాయం అందిస్తానని , అలాగే 4 లేదా 5 గుంటల స్థలం కేటాయించేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నేను విద్యా పక్షపాతినని, చదువుకునే విద్యార్థులకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

నాలుగో వార్డులో సిసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి : సిపిఐ

అమరచింత,మే 25 ప్రభాతవార్త : అమరచింత మున్సిపాలిటీ నాలుగో వార్డులో సిసి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నాయకులతో కలిసి అసంపూర్తి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాలుగో వార్డుకు మంజూరైన సిసి రోడ్డును నిర్మిస్తామని రెండు నెలల క్రితం చదును చేసి వదిలేశారని విమర్శించారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. నాలుగో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నుంచి గెలిచి అభివృద్ధి పనులు జరుగుతాయని అధికార పార్టీలోకి వెళ్లారని కానీ పనులు మాత్రం కావడం లేదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు పనుల పూర్తికి కృషి చేయాలని లేదంటే వార్డు ప్రజలను సమీకరించి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల పార్టీ కార్యదర్శి అబ్రహం, సహాయ కార్యదర్శి శ్యామ్‌సుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు రవిందర్, నాయకులు ఎర్రన్న, ఇజ్రాయిల్, సౌలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్

పరిశోధక విద్యార్థి శంకర్‌కు పిహెచ్‌డి ప్రధానం

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పరిశోధక విద్యార్థిగా పని చేసిన శంకర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం నుంచి పిహెచ్‌డి పట్టా అందజేశారు. 2018 నుండి 2022 వరకు తెలంగాణలోని నల్లమల అడవుల్లో రెండు వేర్వేరు ప్రదేశాల్లో వృక్షాల జీవిత చక్రం అను అంశంపై నిర్మలా బాబురావ్, డా. బిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్లలో సహాయాచార్యుడు డా.బి. సదాశివయ్య ఆధ్వర్యంలో పరిశోధనలు నిర్వహించి డాక్టరేట్ పట్టా పొందడం జరిగింది. ఇందులో భాగంగా అటవి ప్రాంతంలో పెరిగే మొక్కల సంరక్షణ, మానవుల వల్ల అటవి ప్రాంతంలో పెరిగే మొక్కలకు వచ్చే అనర్థాలను, వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మొక్కలలో వచ్చే పెరుగుదల, వ్యత్యాసాలను సవివరముగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ పరిశోధనల వల్ల అటవిశాఖ అధికారులకు, ఉత్పత్తులను పొందే సమయాన్ని సవివరంగా వివరించడం జరిగిందని శంకర్ వివరించారు. ఈ పరిశోధనల ఫలితంగా కాలానుగుణంగా మొక్కల్లో వచ్చే మార్పులను గమనించి భవిష్యత్‌లో జరిగే వాతావరణ మార్పులను అధ్యయనం చేయవచ్చని సదాశివయ్య తెలిపారు.

పిహెచ్‌డి పట్టా అందజేస్తున్న డా. సదాశివయ్య

జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని కలిసిన జర్నలిస్టులు

గద్వాల ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌లను జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పిహెచ్‌డి పట్టా అందజేస్తున్న డా. సదాశివయ్య

దాసర్‌పల్లిలో కలశ ప్రతిష్ట మహోత్సవాలు

చిన్నచింతకుంట,మే 25 ప్రభాతవార్త : ఉమ్మడి మండల పరిధిలోని దాసర్‌పల్లి గ్రామంలో సంజమ్మ దేవత శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాలు రెండు రోజుల పాటు జరగనున్నాయని గ్రామసర్పంచ్ లంకాల సంతోష రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మొదటి రోజు శుక్రవారం గంగా సేకరణ, యాగశాల ప్రవేశం, గోపూజ, గౌరీ, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రాసనం, కంకణబద్ధం, సకల దేవత మండపారాధనతో పాటు అగ్ని ప్రతిష్ట పూజా కార్యక్రమాలు, సాయంత్రం ధాన్యాధివాసం, ఫల పుష్పశయాది వాస పూజలు, రెండవ రోజు శనివారం శిఖల కలశ ప్రతిష్ట పూజ, అమ్మవారికి అభిషేకం, అలంకరణ బలిహరణ పూజా కార్యక్రమాలు వేద పండితులచే జరగనున్నాయని అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం ఉంటుందని గ్రామసర్పంచ్ తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గ్రామసర్పంచ్, కార్యనిర్వాహకులు కోరారు.

శిఖర,కలశ ప్రతిష్ట జరిగే దేవాలయం

ఓపీ కోసం రోగుల అవస్థలు..

వనపర్తి వైద్యవిభాగం,మే 25 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓపీ రసీదు పొందడానికి రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జిల్లా ఆసుపత్రి నుండి జనరల్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినప్పటి నుండి ఆసుపత్రికి రోగులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ రసీదు పొందడానికి రోగులు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఓపీ రసీదు కౌంటర్‌లో ఒక్కరే ఆపరేటర్ ఉండడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆసుపత్రికి వస్తున్న రోగులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కంప్యూటర్ రసీదు ఇస్తుండడం వల్ల ఒక్కోసారి కంప్యూటర్లు మొరాయించే సందర్భంలో రోగుల, రోగుల సహాయకుల ఇబ్బందులు వర్ణనాతీతం అవుతున్నాయి. ఓపీ కౌంటర్ దగ్గర మరో కొంత సిబ్బందిని ఏర్పాటు చేసి రోగులకు కలుగుతున్న ఇబ్బందులను తీర్చాలని ఆసుపత్రికి వస్తున్న ప్రజలు పేర్కొంటున్నారు.

పరిశోధక విద్యార్థి రామకృష్ణకు పిహెచ్‌డి ప్రధానం..!

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : జడ్చర్ల మండల కేంద్రంలోని డా. బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వృక్షశాస్త్ర విభాగం, బయో డైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పరిశోధక విద్యార్థిగా పని చేస్తున్న ఎ.రామకృష్ణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం నుండి ఆచార్య నిర్మలా బాబురావు పర్యవేక్షణలో పరిశోధనలు చేసినందుకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ తెలిపారు. రామకృష్ణ డా.బిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పరిశోధక విద్యార్థిగా డా.బి. సదాశివయ్య నేతృత్వంలో పని చేస్తున్నారు. అతని పరిశోధనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర నల్లమల అటవి ప్రాంతంలో మొక్కల గణన, వైవిధ్యం, అటవి నిర్మాణం అనే అంశంమీద పరిశోధన చేయడం జరిగింది. ఈ పరిశోధనలు ఆచార్య నిర్మలా బాబు రావు, డా. సదాశివయ్య సంయుక్త నేతృత్వంలో జరిగాయని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలోని నల్లమలలో 872 జాతుల మొక్కలను గుర్తించారు. అందులో 162 వృక్షాలు (ట్రీస్), 76 పొదలు 116 తీగలు 522 గుల్మాలు ఉన్నాయి. పరిశోధనలో భాగంగా రాష్ట్రంలో 22 మొక్కను, 84 స్థానీయ మొక్కలు, 36 అంతరించిపోతున్న మొక్కలను గుర్తించారు. ఇందులో భాగంగానే యూఫోర్బియా తెలంగాణెన్సిస్ అనే కొత్త మొక్కను డా. సదాశివయ్యతో కలిసి

నల్లమలలో 872 జాతుల మొక్కల గుర్తింపు ప్రపంచానికి కొత్త మొక్క పరిచయం

పిహెచ్‌డి పట్టా అందుకుంటున్న రామకృష్ణ

డా. సదాశివయ్య ఆధ్వర్యంలో పరిశోధనలు చేస్తున్న విద్యార్థి రామకృష్ణ

ప్రపంచానికి కొత్త మొక్కగా అందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో ఉన్న ఒప్పందంలో భాగంగా డా.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధనలు చేసి పిహెచ్‌డిలు పొందడం అనేది మంచి అవకాశమని కళాశాల ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ తెలిపారు. రామకృష్ణను బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ సమన్వయకర్త డా. సదాశివయ్య, వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసులు, అధ్యాపకులు లత, అధ్యాపకులు లత,అధ్యాపక బృందం, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

జూన్ 5 నుండి రెండవ విడత గొర్రెల పంపిణీ..

- టెలికాన్ఫరెన్స్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: తెలంగాణలో వచ్చే జూన్ 5 నుండి రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభిస్తారన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం, అధ్యక్షులు, పశు సంవర్ధక శాఖ అధికారులతో గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో లబ్ధిదారులు తమ వాటా సొమ్మును సకాలంలో చెల్లించి గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు లబ్ధిపొందాలని సూచించారు. గతంలో మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా గొర్రెల కొనుగోలు, పంపిణీ సమయంలో అధికారులు, లబ్ధిదారులను సమన్వయం చేస్తూ లబ్ధిదారులందరికి యూనిట్ల పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రెండవ విడత లబ్ధిదారుల పంపిణీ జాబితాలో ఉన్నవారు ఎవరైన చనిపోతే వారి కుటుంబసభ్యులు సంబందిత చనిపోయిన వ్యక్తుల డెత్ సర్టిఫికెట్ సంబందిత యమ్మార్వోతో తీసుకొని పశువుల వైద్యాధికారితో నమోదు చేసుకొంటే వారి కుటుంబ సభ్యులకు అందరితో పాటు రెండవ విడుతలోనే యూనిట్లు పంపిణీ చేయాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే.. దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని కులాలలకు కేసీఆర్ ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కుల వృత్తులను ప్రోత్సహించాలన్న మంచి ఉద్దేశ్యంతో గొర్రెల పంపిణీ, ఉచిత చేపపిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం కేవలం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. దేశంలో యాదవ ముఖ్యమంత్రులు ఉన్న రాష్ట్రాలలో కూడ గొల్లకురుమలకు ఇలాంటి గొర్రెల పంపిణీ పథకాలు లేవన్నారు. ఈ విషయాన్ని గొల్లకురుమలు గ్రహించాలన్నారు. దేశంలోనే అత్యధికంగా గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. దీని ద్వారానే రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి భారీగా పెరిగిందన్నారు. మాంసం ఉత్పత్తిలో దేశంలో 5వ స్థానంలో రాష్ట్రం నిలిచిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి..

- ఉమ్మడి రిజర్వేషన్ వల్ల విద్యా ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం
- జూలైలో లక్షలాది మందితో ఛలో హైదరాబాద్
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

వనపర్తి టౌన్,మే 25 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలోని వానవి కళాశాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీంకోర్టు 2004లో రద్దు చేసిన నాటి నుండి విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12శాతం విద్యా ఉద్యోగ అవకాశాలు మాదిగ, ఉప కులాలకు రావాలని అన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం జస్టీస్ ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఆధారంగా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించాయని, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం చాలా కీలక దశకు చేరిన సమయంలో మాదిగలంతా రాజకీయాలకతీతంగా ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. మరొక్కసారి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభ విజయవంతం కోసం టార్గెట్ 50 దేస్ కార్యాచరణతో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాదిగ, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము కేశవ్, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకురాలు సువార్త, ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల నాగరాజు, పరుశరాము, బాబు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

అడ్డాకుల,మే 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టినందుకు గాను గురువారం దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన సందర్భంగా అడాకుల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేను కలిసి పూల మొక్కను అందించి, శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోని ఆదర్శ గ్రామ పంచాయతీలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయని అందుకు కారణం మీలాంటి యువ పంచాయతీ కార్యదర్శుల పనితనమే అని ఆయన కొనియాడారు. మీ పనితనాన్ని మీ యొక్క న్యాయబద్ధమైన కోరికను ప్రభుత్వం గుర్తించినందున వెంటనే క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టిందని అందుకు సంబంధించిన జీవో అతి త్వరలోనే వస్తుందని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఇదే ఉత్సాహంతో రెట్టింపు పని చేసి గ్రామాల అభివృద్ధిలో మీ యొక్క తమదైన ముద్ర వేసి నియోజకవర్గంలోని గ్రామాలను రాష్ట్రం , దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో అడ్డాకుల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సాజిద్ పాషా, విజయ్ కుమార్, చంద్రశేఖర్, అమన్నుల్లా ఆంజనేయులు, విజయశ్రీ, శైలజ, సరస్వతీ, సౌజన్య, కళ్యాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మొక్కను అందించి సన్మానిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 175 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2063 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1662 ధర పలికింది.అలాగే 31 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1559 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1501 ధర పలికింది. 7 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5329 ధర పలికింది.అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

వ్యవసాయ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్ల షాపుల తనిఖీ

అడ్డాకుల,మే 25 ప్రభాతవార్త: అడ్డాకుల మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా విత్తన డీలర్ షాపులు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డీలర్స్ యొక్క స్టాక్‌లను , విత్తనాలకు సంబంధించి చట్ట ప్రకారం ఉండాల్సిన అన్ని అనుమతులను పరిశీలించడం జరిగింది. డీలర్స్ అందరూ కూడా రైతులకు విత్తనాలు అమ్మిన బిల్లులను విధిగా జారీ చేయాలని సూచించారు. రైతులు కూడా వారు విత్తనాలు కొన్న బిల్లులను పంట కాలం అయిపోయేంత వరకు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అడ్డాకుల మాధవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నాగారం వివాహవేడుకల్లో ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం నాగారంలో గురువారం జరిగిన మామిళ్ళ కృష్ణయ్య కుమారుడి వివాహవేడుకల్లో దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కేసీఆర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో ఈ నెల 28న చేపట్టే డాక్టర్ దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా విష్కరణకు రావాలని గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆ గ్రామస్థులు ఆహ్వానించారు.ఈ మేరకు వారు ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మెన్ రవీందర్‌రెడ్డి,దేవరకద్ర మాజీ మార్కెట్ చైర్మెన్ దొబ్బలి అంజనేయులు,బాబు,అంజనేయులు, దాసరి కృష్ణయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిన గ్రామస్థులు

ఆహ్వానించిన చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

గద్వాల ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ధరూర్ మండలం రేవులపల్లె గ్రామానికి చెందిన గ్రామస్తులు, యువకులు నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిన చంద్రన్న, వెంకటన్న,తిరుపతయ్య, అయ్యన్న, కటిక హరీష్, గంగావతి, అయ్యన్న, వెంకటన్న, ఆంజనేయులు, జయరాములు, రాముడు, ఆంజనేయులు, కటిక గోవిందు, కటిక అనిల్, పవన్, కె. అనిల్, మధుబాబులను జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్‌కు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారానికై నూతన నాయకత్వానికి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

బైబిల్ మిషన్ మహిమ సువార్త మహాసభలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా గుత్తి ప్రార్థన మందిరం స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మూడు రోజుల బైబిల్ మిషన్ మహిమ సువార్త మహాసభలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. గుత్తిచర్చి పాస్టర్ అద్భుత కుమార్‌కి గద్వాల ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాస్టర్ అద్భుత కుమార్ ఎమ్మెల్యే కొరకై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్తి ప్రార్థన మందిరం స్థాపించి 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ తరపున ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. బైబిల్ మిషన్ గుత్తి చర్చి ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన అతిపెద్ద ప్రార్థన మందిరంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు పొందడం జరిగిందన్నారు. వేలాదిమంది భక్తులు గుత్తి మందిరానికి వచ్చి తమ బాధలను

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న చర్చి ఫాదర్

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

తీర్చుకోవడం జరుగుతుంది. పాస్టర్ అద్భుతకుమార్ అనునిత్యం ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆ దేవుని ప్రార్థిస్తూ గుత్తి చర్చి ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన చర్చిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం జరిగింది. అద్భుతకుమార్ కృషితో చర్చి అభివృద్ధి వారి సేవలు వారి ప్రార్థనలు ప్రజలకు ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని ఆ దేవుని ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయరారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, ప్రవీణ్, విజయ్,కాశీం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

● జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

ఇటిక్యాల,మే 25 ప్రభాతవార్త: కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయని వాటిని ప్రజలకు వివరంగా వివరించాలని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అధికార ప్రతినిధి రాజగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

ద్వారా నిరుపేదలకు 1440 జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని అలాగే కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలనిఆయన కార్యకర్తలకు వివరించారు.అదేవిధంగా కెసి ఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదని కాని వారి కుటుంబం లోనే అన్ని ఉద్యోగాలు పొందారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు, కరెంటు బిల్లులు, ఆర్టీసి ఛార్జీలు, పెట్రోల్, డీజిల్‌పై అదనపు ఛార్జీలను వసూలు చేస్తుందని ఇలా వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని బిజెపి పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో పేద ప్రజలకు అండదండగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మారెడ్డి, మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు నరసింహా, అశోక్, పరమేష్, మహేష్, నరసింహయ్య పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి గొల్ల కురుమల జోలికి వస్తే తరిమికొడతాం!

● మంత్రి తలసానిపై వ్యాఖ్యలకు నిరసనగా కొత్తకోటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం ● భగ్గుమన్న గొల్ల కురుమల ఆందోళన

వనపర్తి ప్రతినిధి,మే25 ప్రభాతవార్త: గొల్ల కురుమల జోలికి వస్తే రేవంత్‌రెడ్డిని తరిమికొడతామని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్ అన్నారు. గొల్ల కురుమలు గాంధీభవన్ ముట్టడి సందర్భంగా 44వ జాతీయ రహదారిలోని కొత్తకోట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రాష్ట్ర పశు సంరక్షణ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గొల్ల కురుమల కులవృత్తులపై విమర్శించడం చేతగానితనమని ఆయన విమర్శించారు. నీతి నిజాయితీతో పాటు పాలు, పెరుగు,సంచార జీవనం సాగిస్తున్న గొల్ల కురుమలను విమర్శించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మంత్రి యాదవ నాయకుడు కాబట్టి మీ అహంకార ధోరణితో మాట్లాడడం పద్దతేనా అని ఆయన ప్రశ్నించారు. శ్రీకృష్ణ భగవంతుని కాలం నుంచే గొల్ల కురుమలు ఆవులు, పశువుల పేడ పిసకడంతో పాటు స్వచ్ఛమైన పెరుగు, నెయ్యి పాలు పితకడమే మా కుల వృత్తి చరిత్రను రేవంత్‌రెడ్డి తెలుసుకుని అసమర్థత కాంగ్రెస్ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. వనపర్తి జిల్లా నుండి పెద్ద ఎత్తున భారీ కాన్వాయ్‌తో గాంధీభవన్ ముట్టడికి గొల్ల కురుమ యాదవులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్, ఆలివేల గోపాల్, మాజీ సర్పంచ్ విష్ణు యాదవ్, మాజీ ఎంపీటీసీ ముంత సత్యం యాదవ్, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్లు కొల్లంపల్లి యాదవ్, నాగేంద్రం, తిరుమల్,భగవంతు, అప్పాయిపల్లి యాదవ గ్రామ అధ్యక్షుడు రాములు, జంగమాయపల్లి యాదవ గ్రామ అధ్యక్షుడు జబ్బు శ్రీను,రాజపేట యాదవ సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, గున్నయ్య, భగవంతు, కొత్తకోట బాలకొండయ్య

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గొల్ల కురుమలు

యాదవ్,పాలెం మాజీ ఉప సర్పంచ్ జయ రాములు, మదనాపురం మండలం గోవిందహళ్లి గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతయ్య, హమాలీ సంఘం నాయకులు యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి హాజరైన కలెక్టర్, ఎస్పీ

వనపర్తి ప్రతినిధి,మే25 ప్రభాతవార్త: జూన్ 2వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలపై సెక్రటేరియట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి హాజరయ్యారు.

క్రీడాకారులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, మే25 ప్రభాతవార్త: క్రీడాకారులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంజుగుల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు.గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగింపు వేడుకలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానమని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత శిక్షణ పొంది రాణించాలన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి బహుమతి రూ.15వేలు రైన్‌బో వారిస్, 2వ బహుమతి ఐకాన్ స్టార్స్ రూ.10వేల చెక్కులనువిజేతలకు అందించారు.కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, పర్యపాకుల రమేష్, మాలిక్, రాములు,లక్ష్మయ్య, శ్రీశైలం,రాజు, తదితరులు ఉన్నారు.

హజ్‌యాత్రకు వెళ్తున్న యాత్రికులకు టీకాలు వేసిన ఎమ్మెల్యే

హజ్ యాత్రికులతో మాట్లాడుతున్న హజ్‌కు వెళ్తున్న వారికి స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని పారడైస్ పంక్షన్ హాల్‌లో గద్వాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు ప్రభుత్వం తరపు టీకాలు వేయడం జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే, ఛైర్మన్ హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు టీకావేసి,సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే, ఛైర్మన్ హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు టీకావేసి, సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఎమ్మెల్యే, ఛైర్మన్ హజ్ యాత్రకు వెళ్తున్న వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులు నలభైఒక్క రోజులపాటుఅల్లా ప్రార్థన మందిరంలో మీరు చేసే ప్రార్థనలో దేశం, తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రార్థించి రైతులకు సకాలంలో వర్షాలు పడి రైతుల గురించి వివిధ వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటూ క్షేమంగా వెళ్లి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆశీస్సులతో హజ్ యాత్రను పూర్తి చేసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,ఆలయకమిటి ఛైర్మన్ సతీష్, డిఎంహెచ్ఓ శశికళ, వైద్యులు, మైనార్టీమత పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శభాష్ రఘున్న

◆ నీ వెంటే ఉంటాం.. నీ అడుగులో అడుగేస్తాం
◆ పెద్దమందడి వైస్ ఎంపీపీ రఘుప్రసాద్‌ను సన్మానించిన యువకులు

వైస్ ఎంపీపీ రఘుప్రసాద్‌ను సన్మానిస్తున్న మోజర్ల, మద్దిగట్ల,అమ్మపల్లి గ్రామాల యువకులు

పెద్దమందడి,మే 25 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మేఘారెడ్డి వెంట నడిచేందుకు ముందుకు వచ్చిన పెద్దమందడి వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్‌ను మోజర్ల, అమ్మపల్లి, మద్దిగట్ల గ్రామాల యువకులు శభాష్ రఘున్న అంటూ అభినందించారు. బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో మేఘారెడ్డి నివాసంలో రాజీనామా చేసిన అనంతరం మోజర్లకు వచ్చిన వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్‌ను గురువారం మూడు గ్రామాల యువకులు ఘనంగాసన్మానించి అభినందించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన మేఘారెడ్డి వెంట కలిసికట్టుగా నడిచి ప్రజల సమస్యలను పరిష్కరించాలని గ్రామాల యువకులు వైస్ ఎంపీపీ రఘుప్రసాద్‌ను కోరారు. బీఆర్ఎస్ పార్టీలో కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని బీసీలు, బలహీనవర్గాలకు బీఆర్ఎస్‌లో న్యాయం జరగదం లేదని ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా మేఘారెడ్డి వెంట నడుద్దామని, వనపర్తి ఎమ్మెల్యేగా మేఘారెడ్డి ఎన్నికయ్యే వరకు కలిసికట్టుగా పని చేద్దామని కార్యకర్తలు రఘు ప్రసాద్‌ను కోరారు.

గీత పారిశ్రామిక గీత సహకార సంఘంలో

అవినీతికి పాల్పడుతున్న సభ్యులను తొలగించాలి

గద్వాల ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: గద్వాల జిల్లాలోని గద్వాల నియోజకవర్గం, ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామంలో గీత పారిశ్రామిక సంఘంలోని సభ్యులు కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామానికి చెందిన రాఘవగౌడ్ ఆరోపించారు. దీనిపై గతనెల 13వ తేదీన ఎక్సైజ్ సిఐకి సొసైటీ అధ్యక్షులు, సభ్యులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇందుకు సంబంధించి రాఘవగౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పేరు గీత పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న నరేష్‌గౌడ్, తిమ్మప్పగౌడ్, వెంకటేష్‌గౌడ్, రవిందర్‌గౌడ్, విజయచందర్‌గౌడ్, భగవంత్‌గౌడ్, నర్సింహులు గౌడ్‌లు ఉప్పేరు, ఖమ్మంపాడు,నర్సన్‌దొడ్డి,వామన్‌పల్లి,జీరబండ గ్రామాల్లో ఎలాంటి ఈత వనాలు లేకున్నా, వారిలో ఏ ఒక్కరికి గీత రాయడం రాకున్నా స్వయంగా వారే కల్తీ కల్లు తయారు చేసి అక్రమ దందాకు తెర లేపారని అన్నారు. ఈ విషయంపై గద్వాల ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు చేస్తే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, వారిని వెనుక ఉండి మరీ ప్రోత్సహిస్తూ సంఘంలోని సభ్యుల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులుకు సైతం ఫిర్యాదు చేపినప్పటికి చర్యలు శూన్యమన్నారు.

అవినీతి అక్రమాలకు పాల్ప డుతున్న సంఘం సభ్యులు వారిని ప్రోత్సహిస్తున్న వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం తోపాటు అవినీతికి పాల్పడే సభ్యులను సంఘం నుంచి తొలగించాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు రాఘవగౌడ్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతేపై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

రైతులు తమ ధాన్యంలో తాలు, తేమ శాతం లేకుండా చూసుకోవాలి

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే25 ప్రభాతవార్త: వరి ధాన్యంలో తాలు, తేమ శాతం లేకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ రైతులకు సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రకల్, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి కొనుగోళ్లను పరిశీలించారు. చంద్రకల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ వరి ధాన్యంలో తాలు తీయకుండా సంచులలో ధాన్యాన్ని నింపుతున్న ధాన్యాన్ని గమనించి వెంటనే తూర్పార పట్టిన ధాన్యాన్ని మాత్రమే సంచుల్లో నింపాలని రైతులను ఆదేశించారు. తేమ శాతం పరీక్షించి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్ల ప్రారంభించాలని ఆదేశించారు. ఏఈఒ లేకపోవడంతో అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లుతో

తాలు, తేమ శాతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మాట్లాడి ఏఈఒలను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉండి తేమ శాతం రికార్డు చేయాలని సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

వెల్దండ, మే25 ప్రభాతవార్త: రైతులు వర్షకాలం పంటలకు సాగుకు సన్నద్ధమవుతూ దుక్కులు దుక్కి పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో రైతులకు వ్యాపారాలు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై పీడీయాక్ట్ అమలు చేయడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి మంజులలు హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో గురువారం మండల పరిధిలోని ఫర్టిలై జర్, విత్తన దుకాణ యజమానులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు రసీదులపై నెంబరు, విత్తన రకం,కొనుగోలు తేదీ,డీలర్ సంతకం,రైతుసంతకం ఉండేలా చూసుకోవాలని, రసీదుపై విక్రయదారుడి పేరు, గ్రామం, తేదీ, విత్తన రకం, పేర్లు, బ్యాచ్ నెం,గడువు తేదీ, కంపెనీ వివరాలు తప్పనిసరిగా నమోదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్, ఏఓ మంజుల

చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్, విత్తన దుకాణ యజమానులు తదితరులు ఉన్నారు.

చిట్యాల నర్సరీని పరిశీలించిన డిఆర్‌డిఓ

మక్తల్,మే 25 ప్రభాతవార్త: మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చిట్యాల గ్రామ పంచాయతీ నర్సరీని డిఆర్‌డిఓ గోపాల్ పరిశీలించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం చేపట్టే వివిధ ప్లాంటేషన్‌లలో మొక్కలు విరివిగా నాటి అటవి శాతాన్ని పెంచాలన్నారు. అదేవిధంగా చిట్యాల కర్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు పాఠశాలలను పరిశీలించి విద్యార్థులతో,ఉపాధ్యాయులతో సమ్మర్‌క్యాంప్ ఉద్దేశాన్ని వివరించడం జరిగింది.ప్రశ్నోత్తరాలతో విద్యార్థినీ, విద్యార్థుల మేధో తేజస్సును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్,ఎపిఓ గౌరీశంకర్‌గౌడ్,ఈసి మన్యం, చిట్యాల సర్పంచ్ జానకి లక్ష్మణ్, కర్ని సర్పంచ్ అక్రమ్, టిఎలు గౌస్, శైలజ, పంచాయతీ కార్యదర్శులు గౌతమ్‌గౌడ్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు

నర్సరీని పరిశీలిస్తున్న డిఆర్‌డిఓ గోపాల్‌నాయక్

మైనొద్దిన్, రఘురాం పాల్గొన్నారు.

మల్కాపూర్ గేటు నూతన కార్యాలయం నుంచి ఆర్టీఏ సేవలు

-జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త: జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని మల్కాపూర్ గేట్ సమీపంలో నిర్మించిన సొంత భవనంలోకి ఆర్టీఏ సేవలను నూతన కార్యాలయానికి మార్చుతున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీఏ సేవలు వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు ఈ నెల 26న శుక్రవారం నుంచి రవాణ శాఖకు సంబంధించిన అన్ని రకాల సేవలు ప్రారంభంలోకి రానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు మార్పులను గమనించి శుక్రవారంనుంచి రవాణా శాఖకు సంబంధించిన అన్ని రకాల సేవలు ప్రారంభంలోకి రానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు మార్పులను గమనించి ఇకపై అన్ని రవాణా సేవలను మల్కాపూర్ గేటు నూతన కార్యాలయం నుంచి వినియోగించుకోవాలని జిల్లా ఆర్టీఏ అధికారి ఎర్రి స్వామి తెలిపారు.

నేడు ఎమ్మెల్యేచే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

వెల్దండ, మే25 ప్రభాతవార్త: నేడు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేతుల మీదుగా రూ.35లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించనున్నారని ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్‌లు తెలిపారు.వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు రాచూర్, కొట్ర, చెదురుపల్లి, నారాయణపూర్, పోతేపల్లిగ్రామాల్లో సీసీరోడ్ల పనులకు భూమి పూజ చేసి ప్రారంభిస్తారని, కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

ఇంటి పైకప్పు నిర్మాణంకై దాతల కోసం ఎదురు చూపు

దాతల కోసం ఎదురు చూస్తున్న బాలస్వామి

వెల్దండ, మే 25 ప్రభాతవార్త: ఉన్నంతలో ఇళ్లు కట్టుకొని జీవిస్తున్న కుటుంబానికి అకాల వర్షం,గాలి ధుమారంతో ఇంటిపై కప్పు రేకులుకొట్టుకోవడంతో ఆవన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడుబొల్లంపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి. తల దాచుకోవ డానికి ఉన్న ఇల్లు లేకపోవడంతో దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు.

బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులుగా శ్రీనివాస్

కంఠం శ్రీనివాస్‌ను అభినందిస్తున్న తల్లోజు ఆచారి

వెల్దండ, మే25 ప్రభాతవార్త: బీజేపీ పార్టీ కిసాన్ సెల్ మోర్చా అధ్యక్షులుగా వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన కంఠం శ్రీనివాస్ నియమితులయ్యారు.గురువారం జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శ్రీనివాస్‌ను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిందం కృష్ణయ్య, జంగయ్య, రామస్వామి, రాజేందర్‌రెడ్డి, కంఠం రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ తెలంగాణ ఉద్యమకారుడు పులికల్ దేవన్న మృతి

పులికల్ దేవన్న (ఫైల్)

అయిజ,మే25 ప్రభాతవార్త: మలితరం తెలంగాణ ఉద్యమకారుడు నడిగడ్డ ముద్దుబిడ్డ మండల పరిధిలోని పులికల్ గ్రామానికి చెందిన దేవన్న (53) మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూ ల్‌లోని సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దేవన్నకు భార్య, ఆరుగురు ఆడపిల్లలు ఉన్నారని వారిలో 5 మంది పిల్లలకు వివాహం చేయగా ఇంకొక కుమార్తె వివాహానికి ఉన్నట్లు తెలిపారు. దేవన్నకు మెరు గైన వైద్యం అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే అబ్రహం చొరవతో ఆసు పత్రి వర్గాలు ఎంతగానో కృషి చేసినా ఫలితం లేకపోయింది. ఆయన మరణం తీరని లోటని మలిదశ ఉద్యమకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మొట్టమొదటి మండల నాయకునిగా పనిచేస్తూ మలిదశ ఉద్యమకారులైన యువకులకు ఆయనఅడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పని చేశామని గుర్తు చేసుకున్నారు.అయిజ మండలం లోని అందరితో కలిసిమెలిసి ఉంటూపార్టీలకతీతంగా ఆయన చనువుగా ఉండే వారనిఅన్నారు. ప్రజాసంఘాలనాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయ కులు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢసానుభూతి తెలిపారు.ఆయన మరణం తీరని లోటని వారి కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉండాలని కోరారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మృతి చెందిన శశికళ (ఫైల్)

కొత్తకోట,మే25 ప్రభాతవార్త: మండల పరిధిలోని నిర్వేన్ గ్రామానికి చెందిన శశికళ(28) మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... భర్త శివగత కొంతకాలంగా వ్యసనాలకు అలవాటు పడి పది లక్షల రూపాయలు అప్పు చేయడంతో తరచుగా భార్యభర్తల మధ్య గొడవ జరుగుతుం దని, బుధవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆ మహిళ ఆత్మ హత్యకు పూనుకుంది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.కాగా మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్,మే 25 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని 3వ వార్డులో అనారోగ్యంతో జక్కుల సుజాత మతి చెందడంతో ఈ విషయాన్ని టీఎం ఆర్ యువసేన నాయకులుతూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి దహన సంస్కరణల నిమిత్తం వనపర్తి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు 21వ వార్డు కౌన్సిలర్ బాపనిపల్లి వెంకటేష్, టీఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతి యాదవ్, వాకిటి బాలరాజు, కృష్ణ యాదవ్ లు నివాళులర్పించారు.

బిల్లు కోసం నిరసన

● బిల్లుల కోసం నీటి ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన ఉపసర్పంచ్
● అధికారుల హామీతో దిగివచ్చిన ఉపసర్పంచ్

చిన్నచింతకుంట,మే 25 ప్రభాతవార్త: గ్రామంలో అభివృద్ధి పనులలో భాగంగా వైకుంఠధామం పనులు చేపట్టినా బిల్లులు చేపట్టకపోవడంపై గురువారం కురుమూర్తి గ్రామ ఉపసర్పంచ్ శంకర్ యాదవ్ కురుమూర్తి దేవస్థానం సమీపంలో గల నీటి ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వైకుంఠధామం పనులు చేపట్టిన బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలయ్యానని ఉపసర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైకుంఠధామం పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్న బిల్లులు రావాలనివెంటనే బిల్లులు అందించాలని డిమాండ్ చేశారు. నీటి ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్సై మోహన్‌బాబు, ఆర్ఐ తిరుపతయ్యలు వెళ్లి సమస్య పరిష్కరిస్తామని నీటి ట్యాంక్ నుండి దిగి రావాలని కోరగా వైకుంఠధామ బిల్లులు చెల్లించాలని తమ నిరసనను కొనసాగించారు. ఇట్టి సమాచారాన్ని తహసిల్దార్ సువర్ణరాజు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించారు. అధికారుల హామీతో ఉపసర్పంచ్ నీటి ట్యాంక్‌పై నుండి దిగి వచ్చారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ పంచాయతీరాజ్ ఏఈ కురుమూర్తి దృష్టికి తీసుకువెళ్లగా వైకుంఠధామం పనులు మిగిలి ఉన్నాయని పనులు పూర్తి చేస్తే మిగతా బిల్లులు చెల్లిస్తామని ఈ విషయాన్ని ఉపసర్పంచ్‌కు తెలియజేశామని అయినా పనులు పూర్తి చేయకుండా బిల్లులు ఎలా చెల్లిస్తామని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో వైకుంఠధామం పనులు సర్పంచ్ పూర్తి చేశారని అయినా బిల్లులు చెల్లించడంలో అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, ఈ విషయంపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు విచారించి బిల్లులు చెల్లించాలని గ్రామస్తులు తెలుపుతున్నారు.

నీటి ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న ఉపసర్పంచ్

దొంగ వాగ్ధానాలకు వేదికగా దేవాలయాలు!

● అసెంబ్లీ తీర్మానం ఎక్కడ ఫలించింది
● బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
● బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ

అచ్చంపేట, మే 25 ప్రభాతవార్త: నల్లమల్ల ప్రజలను ముచ్చటగా మూడోసారి మోసం చేసి మాయ మాటలతో నమ్మించి ఈ ప్రాంత సంపదను దోచుకునేందుకు దొంగ వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు దేవాలయాల్లో చేపట్టే కార్యక్రమాలకు హాజరై దేవాలయాలను వేదికగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మార్చుకుంటున్నారని బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ ఆరోపించారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానం దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కలగానే మిగిలిందని, నల్లమల్ల ప్రాంతానికి సాగు, తాగునీటిని అందించేందుకు ఉమా మహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్, లక్ష్మి చెన్నకేశవ లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగు, తాగునీటిని అందిస్తామని ప్రగల్భాలు పలుకుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు అందించేందుకు 5కిలో మీటర్ల మేర కాలువ తీయలేని పాలకులు, 120 కిలోమీటర్ల నుంచి సాగు, తాగునీరు అందిస్తామని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కేఎల్ఐ కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు 300 కుటుంబాలకు పరిహారం కూడా అందించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందని ఆయన పేర్కొన్నారు. దేవాలయాల కార్యక్రమాలను ప్రక్కన బెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని ప్రగల్భాలు పలుకుతూ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను, దేవాలయాల ఖ్యాతిని చెడగొట్టడాన్ని ప్రశ్నించిన బీజేపీనాయకులపై దుర్భషలాడుతూ నీ హంతు చూస్తా అని భయభ్రాంతులకు గురి చేయడం ఎమ్మెల్యేకు తగదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకొమని, ఎమ్మెల్యే తన స్వభావాన్ని మార్చుకొని వెంటనే బీజేపీ నాయకులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు మంగ్యనాయక్, బాలాజీ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ

పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించాలి

● అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు

నారాయణపేట ప్రతినిధి,మే25 ప్రభాతవార్త: ఏప్రిల్ నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అడిషనల్ (డిఎఆర్) నాగేంద్రుడు 15 మందికి కెపిఐ రివార్డులు (జిఎస్ఈ) అందజేయడం జరిగింది. నారాయణపేట జిల్లా పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అడిషనల్ ఎస్పీ అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రజల రక్షణకోసం అంకిత భావంతో విధులు నిర్వర్తించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీస్ డిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ స్టేషన్లలోని విధులను 15 వర్టికల్స్‌గా విభజించడం జరిగింది. వర్టికల్స్ వారిగా పనితీరును ఎప్పటికప్పుడు మెరుగుపరచుకుంటూ ప్రజలకు మరింత నాణ్యమైన వేగవంతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో పోటీపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీలు కె. సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, ఎస్సైలు నరెందర్,శ్రీనివాసులు, రివార్డులు పొందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు రివార్డులు అందజేసిన దృశ్యం

పదిలంగా అల్లుకొన్న.. పాదరిల్లు మాది

- గూళ్ళు అల్లుకోవడంలో గిజిగాడు పిట్ట దిట్ట

దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త: చెట్లపై గూడు అల్లండంలో గిజిగాడు పిట్టకు మరొకటి సాటిలేదు....అందుకే గిజిగాడు పిట్ట గొప్ప ఆర్కిటెక్చర్ అని అంటారు.పిట్ట కొంచెం..కూత ఘనం అన్న చందంగా ఈ పిచ్చుక సన్నని చెట్ల నార ను అతి చాకచక్యంగా తీసుకవచ్చి చెట్ల చిటారు కొమ్మలపై పదిలంగా గూడు అల్లుకొంటుంది.వర్షాలు పడినా.. ఎండలు కాసిన..ఎంత గాలి వీచిన ఈ గూళ్ళు చెక్కుచెదరవు..ఇవి వాటి పనితనానికి అద్దం పడుతాయి.దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పరిసరాలలో ఉన్న చెట్లపై గిజిగాడు పిట్ట ఈ విదంగా అల్లుకొన్న గూళ్ళు చాలా ఉన్నాయి.

మున్నూరు కాపు విద్యా వసతి గృహానికి సహకారం

వనపర్తి ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: మున్నూరు కాపు విద్యావసతి గృహానికి సహకారం అంది స్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బండారు నగర్‌లో గురు వారం మున్నూరు కాపు కామన్ హాల్, బ్యాంకెట్ హాల్‌ను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ....పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని అప్పుడే వారిలో ఉన్న ప్రతిభను నిరూ పించుకోగలుగుతారని అన్నారు. సివి ల్స్ ర్యాంకులు సాధిసునతన్న వారి లో మధ్య తర గతి, దిగువ మధ్య తరగతి పేదల పిల్లలు 90శాతం మంది ఉంటున్నారని అన్నారు. సామాన్యులకు సహకారం అందిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.నా వంతుగా రూ.20 లక్షల వరకు విద్యా వసతి గృహానికి సహాయం అందిస్తానని , అలాగే 4 లేదా 5 గుంటల స్థలం కేటాయించేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నేను విద్యా పక్షపాతినని,చదువుకునే విద్యార్థులకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి అన్నారు.

నాలుగో వార్డులో సిసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి

అమరచింత,మే 25 ప్రభాతవార్త : అమరచింత మున్సిపాలిటీ నాలుగో వార్డులో సిసి రోడ్డు నిర్మా ణాన్ని వెంటనే పూర్తిచేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నాయ కులతో కలిసి అసంపూర్తి రోడ్డు పను లను పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడారు. నాలుగో వార్డుకు మంజూరైన సిసి రోడ్డును నిర్మిస్తామ ని రెండు నెలల క్రితం చదును చేసి వదిలేశారని విమర్శించారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల ని కోరారు. నాలుగో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నుంచి గెలిచి అభివృద్ధి పనులు జరుగుతాయని అధికార పార్టీలోకి వెళ్లారని కానీ పనులు మాత్రం కావడం లేదన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు పనుల పూర్తికి కృషి చేయాలని లేదంటే వార్డు ప్రజలను సమీకరించి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల పార్టీ కార్యదర్శి అబ్రహం, సహాయ కార్యదర్శి శ్యామ్‌సుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటి సభ్యుడు రవిందర్, నాయకులు ఎర్రన్న, ఇజ్రాయిల్, సౌలు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధక విద్యార్థి శంకర్‌కు పిహెచ్‌డి ప్రదానం

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త : జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పరి శోధక విద్యార్థిగా పని చేసిన శంకర్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం నుంచి పిహెచ్‌డి పట్టా అందజేశారు. 2018 నుండి 2022 వరకు తెలంగాణలోని నల్ల మల అడవుల్లో రెండు వేర్వేరు ప్రదేశాల్లో వృక్షాల జీవిత చక్రం అను అంశంపై నిర్మలా బాబురావ్, డా. బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్లలో సహాయాచార్యుడు డా.బి. సదాశివయ్య ఆధ్వర్యంలో పరిశోధ నలు నిర్వహించి డాక్టరేట్ పట్టా పొందడం జరిగింది. ఇందులో భాగంగా అటవి ప్రాంతంలో పెరిగే మొక్కల సంరక్షణ, మానవుల వల్ల అటవి ప్రాంతంలో పెరిగే మొక్కలకు వచ్చే అనర్థాలను, వాతావరణంలో వచ్చేమార్పులకు అనుగుణంగా మొక్కలలో వచ్చే పెరుగుదల, వ్యత్యాసాలను సవివర ముగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ పరిశోధనల వల్ల అటవిశాఖ అధికారులకు, ఉత్తత్తులను పొందే సమయాన్ని సవివరంగా వివరించడం జరిగిందని శంకర్ వివరించారు. ఈ పరిశోధనల ఫలితంగా కాలానుగుణంగా మొక్కల్లో వచ్చే మార్పులను గమనించి భవిష్యత్‌లోజరిగేవాతావరణమార్పులనుఅధ్యయనం చేయవచ్చని తెలిపారు.

నాగారం వివాహవేడుకల్లో ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,మే 25 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం నాగారంలో గురువారం జరిగిన మామిళ్ళ కృష్ణయ్య కుమారుడి వివాహవేడుకల్లో దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కేపీఆర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఊరివారందరూ కలిసి ఐకమత్యంగా ఉండాలి

▸▸ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు బొడ్రాయి పండగ ఒక నిర్వచనం : ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ▸▸ బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

గండీడ్,మే 25 ప్రభాతవార్త: బొడ్రాయి ప్రతిష్ట మహత్సవం అనేది మహాలక్ష్మి అంశమని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గండీడ్ మండలంలో జక్లపల్లి గ్రామంలో కన్నుల పండువగా కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు బొడ్రాయి పండగ నిర్వచనం అన్నారు. గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోళిక పరిణామం ఊరి నిర్మాణంపైన ప్రజలందరికి అవగాహన కల్పించడం కోసమే ఈ పండగ చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ మతాచారాలకు అనుగుణంగా దైవ చింతనను కలిగిండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరి అందులో భాగంగానే ఆడపడుచులకు సైతం పిలుస్తారని ఊరిలోని వారందరూ కలిసి ఐకమత్యంగా ఉండాలని వారందరు కలిసి ఐకమత్యంగా ఉండాలని ఊరి బాగుకోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నది దీనివెనుక ఉన్న ప్రధాన ఆంతర్యం అని ఆయన తెలిపారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్టాపనకు విరాళంగా రూ.30 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగుల కాంతమ్మ, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, నాయకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

బంజారా సదస్సుకు హాజరుకండి

● మంత్రులకు ఆహ్వానం పలికిన గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ వాల్యానాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: ఈనెల 28వ తేదీన జరిగే ఆల్‌ఇండియా బంజారా ప్రతినిధుల జాతీయ సదస్సు కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును, రాష్ట్రగిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ ఛైర్మన్ రామావత్ వాల్యానాయక్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ రాంచందర్‌నాయక్, ప్రొ॥ రమణ నాయక్, రాంబాల్ నాయక్, రాంబాబునాయక్, గాంధినాయక్, సింపల్‌భాయి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జిసిసి ఛైర్మన్ వాల్యానాయక్

సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన

నారాయణపేటప్రతినిధి,మే 25 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ధన్వాడ మండలంలోని హనుమాన్‌పల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరాని తనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై మాటలు, పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు, కానిస్టేబుల్ శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యనాయక్ పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందం అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

ఇటిక్యాల,మే 25 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు బిటి రోడ్ల నిర్మాణం చేపడుతుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహంఅన్నారు. గురువారంమండల పరిధిలోని శనగపల్లి గ్రామం నుంచి జక్కిరెడ్డిపల్లె గ్రామం వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర 1 కోటి 60 లక్షల రూపాయలతో చేపట్టే బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే అబ్రహం బిటి వేసే పనులను ప్రారంభించారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం పరిపాలనలో గ్రామ గ్రామాన బిటి రోడ్డు పనులను చేపడుతుందని ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బిటి రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతోచేపట్టాలనిఅధికారులకుకాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. వడ్డేపల్లి జడ్పీటిసి రాజు, షాబాద్ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, కాంట్రాక్టర్ రవికుమార్, నాయకులు వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిటి వేసే పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

రెండో విడత గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త: జూన్ 5న రెండో విడతగొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు, పశు సంవర్ధకశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెల యూనిట్ల పంపిణీ ప్రారంభోత్సవం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేయన్నట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో లబ్దిదారులు తమ వాటా సొమ్మును సకాలంలో చెల్లించి గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని గతంలో మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా గొర్రెల కొనుగోలు, పంపిణీ సమయంలో అధికారులు లబ్దిదారులను సమన్వయం చేస్తూ లబ్ధిదారులందరికి యూనిట్ల పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్దిదారుల పంపిణీ జాబితాలో ఉన్నవారు ఎవరైనా చనిపోయిన ఎడల వారి కుటుంబ సభ్యులు సంబంధిత చనిపోయిన వ్యక్తుల డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తహసిల్దార్‌తో తీసుకుని పశువుల డాక్టర్‌తో నమోదు చేసుకుంటే వారి కుటుంబ సభ్యులకు అందరితో పాటు రెండో విడతలోనే యూనిట్లు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేవలం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని కులాలకు కెసిఆర్ ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కుల వృత్తులను ప్రోత్సహించాలని గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమైందని ఆయన అన్నారు. దేశంలో యాదవ ముఖ్యమంత్రులు ఉన్న రాష్ట్రాల్లో కూడా గొల్ల కురుమలకు ఇలాంటి గొర్రెల పంపిణీ స్కీములు లేవని అన్నారు. దేశంలోనే అత్యధిక గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని ఆయన తెలిపారు. దీని ద్వారానే రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి భారీగా పెరిగింది. మాంసం ఉత్పత్తిలో దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

రేవంత్‌రెడ్డి యాదవులకు వెంటనే క్షమాపణ చెప్పాలి

మక్తల్,మే 25 ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి యాదవులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పేడ పిసికేటోడు అని కించపరిచే విధంగా మాట్లాడినందుకు వెంటనే యాదవులకు క్షమాపణ చెప్పాలని యాదవ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణ చెప్పేంత వరకు వదిలేదని లేదని విజ్ఞప్తి చేశారు.ఫలో ఇందిరాపార్కు ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన గొర్రెల కాపరుల సహకార సంఘం మాజీ జిల్లా డైరెక్టర్, అల్లాపురం నర్సింహులు యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొల్ల నర్సింహులుయాదవ్, బిసి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బిసి సేన నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ ప్రెసిడెంట్ చంద్రవంచ రమేష్ యాదవ్, హస్నాబాద్ సర్పంచ్ పకీరప్ప యాదవ్, నందిగామ వెంకటయ్య, గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

వెల్దండ, మే25 ప్రభాతవార్త: రైతులు వర్షకాలం పంటలకు సాగుకు సన్నద్ధమవుతూ దుక్కులు దుక్కి పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో రైతులకు వ్యాపారాలు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై పీడీయాక్ట్ అమలు చేయడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి మంజులలు హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో గురువారం మండల పరిధి లోని ఫర్టిలైజర్, విత్తన దుకాణ యజమానులతో నిర్వహించిన సమావే శంలో మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు రసీదులపై నెంబరు, విత్తన రకం,కొనుగోలు తేదీ,డీలర్ సంతకం,రైతుసంతకం ఉండేలా చూసుకోవాలని, రసీదుపై విక్రయ దారుడిపేరు, గ్రామం, తేదీ,విత్తన రకం, పేర్లు, బ్యాచ్ నెం,గడువు తేదీ, కంపెనీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్, విత్తన దుకాణ యజమానులు తదితరులు ఉన్నారు.